**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.29-12-2017.**

# హత్య యత్నం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015వ సంవత్సరంలో **క్రైం.నెం.226/2015 సెక్షన్ 307 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కట్టా కోటయ్య (42)కు ఈ రోజు అనగా ది.29.12.2017న 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునకు 5 సం॥ జైలు శిక్ష మరియు రూ.25,000 జరిమానా విధిస్తూ నగదులో రూ.20,000 ఈ కేసులో భాదితుడైన గరికే వెంకట రామయ్యకు నష్టపరిహారంగా చెల్లించవలసినదిగా ఆదేశించడమైనది.

వివరాల్లోకి వెళితే.. ది.04.11.2015వ తేదీ ఉదయం 11.00 గంటల సమయంలో పంది మాంసం అమ్ముకుంటానికి కంకిపాడు లాకుల రోడ్డు సాయిబాబా గుడి దగ్గరలో చెట్టుక్రింద కుర్చుని ఉన్న గరికే వెంకట రామయ్యని నిందితుడైన కట్టా కోటయ్య మాంసం కొయ్యడానికి ఉపయోగించు చుర కత్తితో పొట్టలో భుజాల మీద విచక్షణా రహితంగా చంపుదామనే ఉద్దేశ్యంతో వారి మధ్య ఉన్నటువంటి పాత కక్ష్యలను దృష్టిలో ఉంచుకుని దాడిచేయడం జరిగింది. ఈ క్రమంలో బాధితుడు 7 రోజులు ప్రభుత్వ హాస్పటల్‌లోను, 18 రోజులు ఆంధ్రహాస్పటల్‌లో చికిత్సపొందినాడు. ఈ నేపధ్యంలో గరికే వెంకట రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు ఏ.ఎస్.ఐ శ్రీ ఎస్.కె.కరీముల్లా గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కట్టా కోటయ్య (42)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున శ్రీ గద్దం రాజేశ్వర రావు గారు, సి.యమ్మెస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో హెచ్.సి శ్రీ మూర్తి సహకారంతో, 10 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ టి.వేణుగోపాలరావు గారు ఈ రోజు అనగా ది.29.12.2017న నిందితునకు 5 సం॥ జైలు శిక్ష మరియు రూ.25,000 జరిమానా విధిస్తూ నగదులో రూ.20,000 ఈ కేసులో భాదితుడైన గరికే వెంకట రామయ్యకు నష్టపరిహారంగా చెల్లించవలసినదిగా ఆదేశించడమైనది.

---xx---